పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి

శివ రహస్యం ప్రవచనాంతర్గత



# ఋభు గీత

పూజ్య గురువులు **బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు** యూట్యూబ్  మాధ్యమంగా December 2020  లో **శివరహస్యం** లోని **ఋభుగీత** ప్రవచనామృతం నుంచి సేకరించిన కొన్ని అమృత బిందువులు గురువుగారి అనుగ్రహం వలననే రాయటం జరిగింది.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు,

\- రాధికా కామేశ్వరి.

ఋభు గీత-1:

1. అనుభవ రూపమైన వేదాంత జ్ఞానమే విజ్ఞానము.

2. బ్రహ్మము వస్తువు కాదు. అది నీ అసలు రూపము.

3. అనాత్మ అనేది లేదు. ఇది కాదు, ఇది కాదు అని విడిచిపెట్టి , ఏది విడిచిపెట్టలేమో, అదే నేను . అదే చిదానందం, శివం.

4. ఉపాధుల దృష్టిలో అనాత్మము, చైతన్య దృష్టిలో అంతా ఆత్మయే. ఉపాధి - చైతన్యము వలన, చైతన్యము తోనే ఉంటుంది. అంతా బ్రహ్మమే.

5. ఎవరి మనసుకు సంకల్ప వికల్పాలు ఉండవో వారికి బ్రహ్మము అర్థం అవుతుంది.

6. నీటిలో లేచిన అల వలే, పరమాత్మ లో లేచిన అల మనస్సు. అల అనే వికారం లో ఉన్న “చిత్” , పరమాత్మయే.

7. జగత్ లక్షణం : ఉంది అనుకుంటే ఉంది, లేదు అనుకుంటే లేదు.

8. ప్రపంచం అంతా - దృక్, దృశ్యములు. ఆ రెండూ కూడా ఆత్మయే.

9. సిద్ధమై  ఉన్నది తెలుసుకోవటానికి, అంటే, నీవే బ్రహ్మము అని

తెలుసుకోవటానికి క్షణం చాలు.

10. నేను నిత్యుణ్ణి , శుద్ధుడను,నిర్మలుడను అని గట్టిగా అనుకుంటే, భావిస్తే,

అదే “అహం బ్రహ్మాస్మి ”.

11. నేను కేవలం చైతన్యమును. నేను కాలానికి అతీతుణ్ణి, బ్రహ్మ, విష్ణు,

రుద్రులు అన్నీ నేనే. కేవలం చైతన్యము మాత్రమే నా స్వస్వరూపము.

12. బంధము, ముక్తి కూడా భ్రాంతియే.

13. నేను తప్ప మరొక వస్తువు లేదు అనేది సార వాక్యము.

14. దహరాకాశం లో ఉన్న ”చిత్" యే అహం. అదే శివం.

ఋభు గీత - 2:

1. అసత్యం సత్యం లో లీనమయిపోయాక సత్యమే మిగులుతుంది. పరమాత్మ దృష్టి ఉంటే, ప్రపంచ దృష్టి ఉండదు.

2. బ్రహ్మాభ్యాసము అనగా బ్రహ్మము గురించే భావన, చింతన. ఉన్నది గ్రహించటమే బ్రహ్మవిద్య.

3. నీవే బ్రహ్మము. నీవే సనాతనుడవు, అమృతుడవు, వేదాన్త వాక్యములు తెలియచేసేది నిన్నే.

4. ఆత్మేతరములు మీద పడుతున్నకొద్దీ,వాటిని నిరసిస్తూ ఉండాలి.

5. కావాలనే తపన, ఏకాగ్రత ఉంటే బ్రహ్మము తప్పకుండా దొరుకుతుంది.

6. మాటతో, బుద్ధితో , మనస్సుతో,చిత్తంతో, యోగంతో , ఇంద్రియాలతో గ్రహించే ఏ కొంచమైనా అది పరమాత్మ కాదు.

7. నేను శుద్ధ బ్రహ్మమును.

8. ఉపాధుల ద్వారా నిశ్చయించేది బ్రహ్మము కాదు.

9. సముద్రములో వాయు వికారముచే అలలు ఏర్పడినట్లు, పరమాత్మలో మయా వికారముచే జీవుడు ఏర్పడ్డాడు.

10. ప్రపంచం అంటే, వ్యవహారం లో ఉన్నది, పరమార్ధం లో లేనిది.

11. జాగ్రదావస్థలో కనిపించేది వ్యావహారిక సత్యం. అద్వైతం పారమార్థిక సత్యం. వ్యవహారం ద్వైతం, పరమార్ధం అద్వైతం.

12. చిత్తం బట్టే ప్రపంచం. చిత్తం ఆనందం గా ఉంటే ఆనందం, బాధ గా ఉంటే బాధ.

13. తనుకానిది తాను అనుకోవటం అవిశేషము.

14. పూర్వ నిర్ణయ దూషితం కాని మనసుతో చూస్తే అద్వైతం చాల అద్భుతం గా ఉంటుంది.

15. అద్వైతం మతం కాదు ఫిలాసఫీ.

16. నేను శుధ్ధుడను, నిత్య ముక్తుడను అని ఎల్లప్పుడూ అనుకోగలగటమే మెడిటేషన్.

17. చిజ్జడగ్రంధి( హృదయగ్రంధి ) - జడమైన శరీరమునకు చిత్ లక్షణం అంటగడుతున్నాము.

18. మన ఆత్మయే భగవంతుడు అనే అనుభూతియే మోక్షము.

19. ఉపాధి దృష్టిలో బేధం ఉంటుంది. చైతన్య దృష్టిలో అబేధం ఉంటుంది.

20. దేహం నేను అనుకోవటమే భయం, బంధం,ప్రపంచం.

21. ఉపాధి తాదాత్మ్యం భ్రాంతి, బ్రహ్మ తాదాత్మ్యం శాంతి.

22. మనస్సు ఏమి అనుకుంటుందో అదే ప్రపంచం. మనస్సే సంసార కారణం.

ఋభు గీత -3

1. పరమాత్మ అనుభవం అయ్యే వరకూ సాధన చేయవలసిందే.

2. అహం బ్రహ్మాస్మి అనే నిశ్చయమే మహా స్నానం.

3. సప్త కోటి మహా మంత్రాల కంటే గొప్ప మంత్రం - "నా యందు నేను నిలవటమే ". నేను స్వాత్మ అనే సింహాసనం లో ఉన్నాను అని తెలుసుకోవటం.

4. అహం బ్రహ్మాస్మి అనే మంత్రం ( అని అర్ధం చేసుకోవటం) వలన చింతా రోగము తొలిగి , ఆది వ్యాధులు పోతాయి.

5. ఇదం అనేది దుఃఖం. అహం అనేది బ్రహ్మము.

6. ఆత్మానందము తర్కానికి అందని సుఖాన్ని ఇస్తుంది.

7. బ్రహ్మము తప్ప మిగిలినది అంతా బాధాకరమే.

8. తర్పణం అంటే తృప్తిపరచటమే.

9. నిత్యానిత్యములు ( ద్వంద్వములు) ఒక్కటే బ్రహ్మము, అదే నా అసలు స్వరూపము అనుకోవటమే తర్పణము.

10. జ్ఞానం కంటే పవిత్రమైనది మరొకటి లేదు.

11. బ్రహ్మమునకు నేను అన్యము కాదు అని తెలుసుకోవటమే అనన్య భక్తి.

12. నిత్య మననం తో బ్రహ్మమును తెలుసుకోగలము.

13. ద్వంద్వము లయము చేయుటయే హెూమము.

14. జ్ఞాన మార్గములో వచ్చేది జీవన్ముక్తి . ఉపాసనా మార్గం లో వచ్చేది క్రమ ముక్తి.

15. ఎవరు ఆత్మ మాత్రమై ఉండిపోతాడో, స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు తాన కాదని తెలుసుకుంటాడో, అతడే జీవన్ముక్తుడు.

16. శుద్ధమైన బ్రహ్మమే నేను. నా అసలు స్వరూపం జ్యోతి, చైతన్యము.

17. ఎక్కడ ఉన్నా, హంస ( అహం సః - నేనే బ్రహ్మము) ధ్యానం చేసుకోగలగాలి.

18. వేదాంత  జ్ఞానము విచారణతోనే వస్తుంది.

19. ఆత్మ తప్ప మరొక వస్తువు ఇసుమంత కూడా లేదు.

20. సర్వ శాసకుడు, పూర్ణము, సత్యము అయిన వాడు శివుడు.

22. భగవంతుణ్ణి భజించటంలో అంతరాయం ఉండకూడదు.

23. బ్రహ్మ విచారణలో భగవంతుని ఆసరా అవసరం.

24. పంచభూతములతో కూడి ఉన్నది అసత్యమే.

25. నేను నిత్య మోక్షస్వరూపుడను. ఆనందమే  నేను అనే దృఢ నిశ్చయం తో ఉండాలి.

26. చంద్ర శేఖరుని పై దృఢమైన నమ్మకం తో ,శిక్షణతో ఈశ్వరుని పాదాలను ఆశ్రయిస్తేనే ముక్తి లభిస్తుంది.

27. జగత్తు, పరమాత్మ మధ్యనుండి అహం తీసేస్తే అదే అఖండం.

28. ఆత్మ తత్త్వం , బ్రహ్మ తత్త్వం ఒక్కటే ఉంది. దానినే శివుడు, విష్ణువు ఇత్యాది గా భావిస్తాము.

29. బ్రహ్మ నువ్వే నిండిపోవటమే తన్మయం.

30. ప్రజ్ఞానమే బ్రహ్మము. ఏది ఉండటం వల్ల అన్నీ తెలుసుకుంటున్నామో అదే ప్రజ్ఞానము. అదే చైతన్యము.

31. దేహం నేను అనుకునే అహంకారం ద్వైతము. బ్రహ్మమే నేను అనుకునే అహంకారం అద్వైతము.

32. ఎవరైతే - అఖండాకార వృత్తి - నీవే బ్రహ్మము అని చెప్తారో, వారే నిజమైన గురువులు.

33. సద్గురువు  వాక్యముల మీద దృఢవిశ్వాసం ఉండాలి.

34. ఈశ్వర, జీవులలో ఉన్నది ఒకే చైతన్యము. ఉభయ త్యాగ లక్షణం- విజాతి, స్వజాతి, స్వగత  బేధాలు ఉపాధులకే ఉంటాయి. చైతన్యానికి

ఉండవు.

35. రెండు లేవు, ఉన్నది బ్రహ్మము ఒకటే అన్నదే నిధిధ్యాసనం.

ఋభు గీత -4

1. బ్రహ్మ విజ్ఞానం సులభం, శుభం, మంగళం. బ్రహ్మము పై ఆసక్తి ఉండి , సంకల్ప వికల్పాలు లేని మనస్సుకి అది సులభం.

2. స్థూల దృష్టి కలవానికి , లౌకిక దృష్టి ఉన్నవారికి బ్రహ్మ జ్ఞానము దొరకదు.

3. మహా వాక్యములు :

1.) ప్రజ్ఞానం బ్రహ్మ.

2.) అహం బ్రహ్మాస్మి.

3.) తత్వమసి.

4.) అయం ఆత్మా బ్రహ్మ.

ఇవి అర్థ ప్రధానములు. విచారణ చాల అవసరం.

4. వేదాంత వాక్యము వద్ద నిరాదరణ కూడదు. వేదాంత జ్ఞానం భక్తి ని పరిపూర్ణం చేస్తుంది.

5. ప్రజ్ఞానం అంటే ప్రపంచానికి సంబంధించిన జ్ఞానం కాదు. అది “చిత్” . అది అందరిలో ఉంటుంది. మోక్షం సిద్ధ వస్తువు.

6. మనస్సు దేహం అనుకునే వరకూ ద్వైత వృత్తి.

7. బ్రహ్మము అంటే తెలిసి, అన్నీ సాక్షీభూతం గా చూడటం - సాక్షివృత్తి.

8. జగత్తు అంతా బ్రహ్మము తప్ప మరొకటి కాదు అని తెలిసినది అఖండాకార వృత్తి .

9. గురువుద్వారా మాత్రమే తెలుసుకోవలసినది బ్రహ్మజ్ఞానం.

10. పాండిత్య వచనాలు వేరు, అనుభవ వచనాలు వేరు.

11. అద్వైతం జ్ఞానం కాదు , భావం." త్వం " ని జ్ఞానము తో శుద్ధి పరిస్తే "తత్" తెలుస్తుంది.

12. సర్వ వేదాంతముల సారం ఒక్కటే - బ్రహ్మము తప్ప వేరే లేదు.

13. అఖండాకార వృత్తే జీవన్ముక్తి.

14. శివ అనగా ద్వంద్వములు లేని శుద్ధ చైతన్యము.

15. ఒక్క నిమిషం తాదాత్మ్య భావం తో బ్రహ్మజ్ఞానం విన్నా ముక్తి లభిస్తుంది .

16. సంసార భీతి పోవాలంటే శంకర నామాన్ని నిరంతరం జపిస్తూ , శంకర రూపాన్ని నిరంతరం ధ్యానించాలి.

17. అనిర్వచనమైనది " తత్ ( బ్రహ్మము) ", అదే " సత్" , అదే శివం.

18. దేహం నేను అనుకునేవారు మూఢులు.

19. మహా లింగాన్ని అర్చిస్తూ, భస్మ, రుద్రాక్ష ధారణ చేసి, ధ్యానం చేస్తే శివుడు ఆత్మగా అనుభవానికి వస్తాడు.

20. ఎవరు ఈ శివ రహస్యం గురించి చెప్తారో వారే గురువు, గణపతి, లలితా పరా భట్టారికా, స్కందుడు, దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు, నందీశ్వరుడు, శివుడు.

21. ఈ గ్రంథ పదములను శ్రద్ధతో అభ్యాసం చెయ్యాలి.

22. బ్రహ్మము ఉన్నది అనే విశ్వాసం తో, సాధనతో పూజ చెయ్యాలి .

23. సాధన విశ్వాసం తో మొదలవుతుంది, అనుభవం తో ముగుస్తుంది.

24. శివానుగ్రహము లేని వారు ఈ గ్రంధం అర్ధం తెలుసుకోలేరు. ఇతర ఏ గ్రంధాల్లోనూ ఇటువంటి శివజ్ఞానము లేదు .

25. ఈ గ్రంధం గురించి చెప్పే గురువుని పూజించాలి.

## సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు!!